www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 26 సెప్టెంబర్ 2023 5 కాకినాడ

న్యాయం చేయాలని ఎస్‌పికి వివాహిత వినతి

ప్రజాశక్తి-కాకినాడ కార్పొరేషన్

తన భర్త తనకు తెలియకుండా కోర్టు నుంచి విడాకులు తీసుకునేలా చేశాడని, ఐదు పెళ్లిళ్లు చేసుకున్నాడని అతడిని కఠినంగా శిక్షించి తనకు. తన కుమారులకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ఒక వివాహిత ఎస్‌పి సతీష్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. తాళ్లరేవు మండలం పటవలకు చెందిన పితాని సత్యవేణి మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం పితాని శ్రీనుతో వివాహం జరిగి సంజయ్, అజయ్ అనే ఇద్దరు కుమారులు జన్మించారన్నారు. స్వగ్రామం పటవలలో ఇల్లు కట్టుకున్నామన్నారు. తన భర్త ఇతర మహిళలతో సంబంధాలు పెట్టికుని తనను వదిలేశాన్నారు. తన భర్త మొత్తం ఐదు పెళ్లిళ్లు చేసుకున్నాడని, అతడిని శిక్షించి తన కుమారులకు న్యాయం చేయాలని కోరారు.

అంగన్‌వాడీలపై పోలీసు జులుం

వర్కర్లు, సిఐటియు నేతల అరెస్టులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, యంత్రాంగం

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా విజయవాడ ధర్నా చౌక్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేయడానికి వెళుతున్న అంగన్‌వాడీలను పోలీసులు సోమవారం ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేశారు. విజయవాడ వెళ్ళనీయకుండా జిల్లావ్యాప్తంగా బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో నిర్బంధించి వివిధ స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులను నిరసిస్తూ సోమవారం కాకినాడ సుందరయ్య భవన్ వద్దకు చేరుకున్న పలువురు అంగన్‌వాడీ వర్కర్లు, సిఐటియు నాయకులపై పోలీసులు జులుం ప్రదర్శించారు. శాంతియుతంగా ఆందోళన చేస్తూ కలెక్టరేట్ వద్దకు ర్యాలీగా వెళుతున్న వారిని అక్రమంగా అరెస్టు చేశారు. మహిళా పోలీసులు లేకుండా మగ పోలీసులే అంగన్‌వాడీలను అడ్డుకుని అతి ప్రదర్శించారు. సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్, కోశాధికారి మలకా రమణను బలవంతంగా ఈడ్చుకుని వెళ్లి జీపుల్లో ఎక్కించి 2 టౌన్, 3 టౌన్ స్టేషన్లకు తరలించారు. అనంతరం కలక్టరేట్ వద్దకు ప్రదర్శనగా వెళుతున్న మహిళలను పోలీసులు అడ్డుకుని దురుసుగా ప్రవర్తించారు. బారికేడ్లు అడ్డుపెట్టి బలవంతంగా అడ్డుకున్నారు. కలక్టరేట్ వద్ద ధర్నాకు ఎటువంటి అనుమతి లేదని హెచ్చరించారు. సిఐటియు నాయకులను తక్షణమే విడుదల చేయాలని అంగన్‌వాడీలు జిల్లా పరిషత్ సెంటర్లో సిఐటియు నగర అధ్యక్షులు పలివెల వీరబాబు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.

సిఐటియు నాయకులు మీడియాతో మాట్లాడుతూ సిఎం వైఎస్.జగన్ ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన నిరసన తెలియజేసే హక్కుని కాలరాస్తుందని విమర్శించారు. ప్రజా ఉద్యమాల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ చట్టాన్ని సైతం దిక్కరించి పోలీస్ యంత్రాంగం మహిళలు అని కూడా చూడకుండా రాత్రి 8 గంటల వరకు సామర్లకోట పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని తప్పు పట్టారు. టికెట్లు కొనుగోలు చేసి విజయవాడ ప్రయాణిస్తున్న వారిని ఎక్కడికక్కడ నిర్బంధించడం రాజ్యాంగ విరుద్ధమని దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధపడతామని హెచ్చరించారు. అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించకపోతే ప్రతిపక్షంలో కూర్చోవడానికి జగన్మోహన్ రెడ్డి సిద్ధపడాలని హెచ్చరించారు. నిత్యావసర సరుకుల ధరలు, కరెంటు ఛార్జీలు, ఇంటి పన్నులు, చెత్త పన్నులు పెంచుతున్న జగన్ ప్రభుత్వానికి ఉద్యోగుల జీతాలు పెంచాలని తెలియాదా అని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా సిఐటియు జిల్లా, స్థానిక నాయకత్వాన్ని, అంగన్వాడీ ప్రాజెక్టు నాయకులను గృహ నిర్బంధాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేశారు. అయినా అంగన్వాడీలందరూ ముందు రోజు నుంచే జిల్లా నుంచి వందల సంఖ్యలో విజయవాడకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.వెంకట రమణ, అన్నపూర్ణ, జి.అమ్మ, కె.వీరవేణి, సుహాసిని, ఈశ్వరమ్మ, గంగా భవానీ పాల్గొన్నారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్‌ను, జిల్లా అధ్యక్షుడు శేషబాబ్జిని బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు

తుని : అంగన్‌వాడీలను అక్రమ అరెస్టుకు నిరసనగా సిఐటియు మండల కార్యదర్శి నక్కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం నుంచి గొల్ల అప్పారావు సెంటర్ వరకూ మానవహారం నిర్వహించారు. సిఐటియు నాయకులు ఎస్‌కె.పద్మ, కామేశ్వరి, సత్యకళ, ఇందిర, పద్మ, శాంత కుమారి, ఉమామహేశ్వరి, సత్యవేణి పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రొంగల ఈశ్వరరావు, నెట్ల శ్రీను, పాకలపాటి సోమరాజు, పివి.లక్ష్మి, ఎం.సత్యవతి, సిహెచ్.ఆశారత్నం, ఆదిలక్ష్మి, బి.వరదివ్య, కృపావతి, డి.నాగవేణమ్మ, ఇ.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

తునిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల అరెస్టులు అమానుషం : సిపిఎం

ప్రజాశక్తి-కాకినాడ

అంగన్‌వాడీలను ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించడాన్ని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ ఒక ప్రకటనలో ఖండించారు. ఎన్నికలకు ముందు, తరువాత సిఎం వైఎస్.జగన్ అంగన్‌వాడీలకు పలు హామీలిచ్చి మాట తప్పారన్నారు. ధర్నాకు అనుమతి కోరినా పోలీసులు నిరాకరించి విజయవాడ వెళుతున్న అంగన్‌వాడీలను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టు చేశారన్నారు. ఆదివారం నుంచి జిల్లాలో సామర్లకోట, రాజమండ్రి, రైల్వే స్టేషన్స్‌లో నిర్బంధించి కుటుంబ సభ్యులను పోలీసు స్టేషన్లకు తీసుకెళ్లారన్నారు. విజయవాడలో రైల్వే స్టేషన్ నుంచి వస్తున్న వందలాది మందిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్లు, కళ్యాణమండపాల్లో నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బేబిరాణి, రాష్ట్ర నాయకులు ఎన్‌సిహెచ్.సుప్రజ, ట్రేడ్ యూనియన్ నాయకులు వి.ఉమామహేశ్వరరావు, తదితరులను ముందస్తుగా అరెస్టు చేశారన్నారు. మహిళలని కూడా చూడకుండా పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తున్నారన్నారు. రోడ్డున పోయే ప్రజలను బస్‌స్టేషన్‌లు, రైల్వే స్టేషన్‌లలో సామాన్య ప్రజల్ని కూడా తీవ్రంగా ఇబ్బంది పెట్టారనానరు. ప్రభుత్వ నిర్బంధాన్ని అన్ని పార్టీలు, సంఘాలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు. అరెస్టు చేసినవారిని తక్షణమే విడుదల చేయాలని, అసెంబ్లీ సమావేశాల్లో అంగన్‌వాడీల కోర్కెలను ఆమోదిస్తూ ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

ఎండిపోతున్న పొలాలను పరిశీలిస్తున్న దడాల సుబ్బారావు, నాయకులు

ఎకరాకు రూ.30 వేల పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి-కాకినాడ

వర్షం లేక పంట పొలాలు ఎండిపోతున్న నేపథ్యంలో రైతులకు ఎకరానికి రూ.30 వేల పరిహారం ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. గొల్లప్రోలు మండలంలో నీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను సంఘం నాయకులతో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మొక్కజొన్న, మిరప, టమాట, బొబ్బర్లు, బెండ, పంటలను పరిశీలించామనానరు. వర్షాల్లేక పంట వేసినప్పటికీ పంటలన్నీ ఎండిపోతున్నాయన్నారు. రైతులు అప్పులు చేసి ఎకరానికి రూ.30 వేల వరకూ పెట్టుబడి పెట్టారన్నారు. వెంటనే వారికి నష్టపరిహారం చెల్లించాలని, బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని, సాగునీరు కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్, ఎపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాజశేఖర్, వల్లు రాజబాబు, స్థానిక రైతులు దాసం నారయ్య, గారపాటి కాటంస్వామి, కుంపట్ల అన్నవరం, మేకల వీర్రాజు, పాశం వెంకటరమణ పాల్గొన్నారు.

జిపిఎస్ అంటే ఉద్యోగులను మోసగించడమే

ప్రజాశక్తి-కాకినాడ

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేస్తామని ఉద్యోగులను నమ్మించి ఇప్పుడు సిపిఎస్ కన్నా దారుణమైన జిపిఎస్ విధానం తేవడం ఉద్యోగులను మోసం చేయడమేనని ఫ్యాప్టో, ఎపిసిపిఎస్ఇఎ సంఘాలు విమర్శించాయి. ప్రభుత్వం జిపిఎస్ విధానాన్ని అమలు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ సోమవారం ధర్నా చౌక్ వద్ద ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఫాప్టో కో చైర్మన్ కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ విధి విధానాలు తెలియకుండా, లాభ నష్టాలు వివరించకుండా ఏక పక్షంగా ప్రభుత్వం జిపిఎస్ విధానాన్ని అమలు చేయడం దారుణమన్నారు. దేశంలో 6 రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తెస్తే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎందుకు సాధ్యం కాదని సిపిఎస్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రవి కుమార్ ప్రశ్నించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బాషా, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు పి.సుబ్బరాజు, ఫాప్టో కోశాధికారి శరత్, ఎస్‌టియు ప్రధాన కార్యదర్శి మోర్త శ్రీనివాస్, జి.మురళీకృష్ణ, చింత నారాయణ మూర్తి, సీతా దేవి, సతీష్, నందీశ్వర్, యడ్ల ప్రసాద్ పాల్గొన్నారు.

గడువులోగా అర్జీలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

జగనన్నకు చెబుదాం (జెకెసి) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా స్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం సామర్లకోట, పెద్దాపురం మండలాలకు సంబంధించి సామర్లకోటలో సోమవారం నిర్వహించారు. కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డిఆర్ఒ కె.శ్రీధర్ రెడ్డి, జెడ్‌పి సిఇఒ ఎ.రమణారెడ్డి, కాకినాడ, పెద్దాపురం ఆర్‌డిఒలు ఎన్‌వివి.సత్యనారాయణ, జె.సీతారామరావు తదితరులతో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలస్థాయిలోనూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి అర్జీనీ క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారాలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెద్దాపురం మండలం దివిలిలో వసతి గృహంలో కనీస సౌకర్యాలు లేవని, సామర్లకోట స్టేషన్ సెంటర్ ఓవర్ బ్రిడ్జి వద్ద మద్యం బార్‌ను, జయలక్ష్మి థియేటర్ వద్ద గల ప్రభుత్వ మద్యం దుకాణం తొలగించాలని కోరుతూ వినతిపత్రాలు ఇచ్చారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-కాకినాడ

సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రి

రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం కాకినాడలోని సూర్య కళామందిరంలో ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా పిఎస్-ఎస్ఎనిపి.శాస్త్రి, ప్రధాన కార్యదర్శిగా ఐ.లక్ష్మీనారాయణ, కోశాధికారిగా పి.నాగరాజులతోపాటు మొత్తం 45 మందితో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎటువంటి అవాంతరాలు ఎన్నిక నిర్వహించినట్లు ఎన్నికల అధికారి ఆచంట రామారాయుడు, దాసరి ఆదిబాబులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శాస్త్రి మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేయడమే కాక విశ్రాంత ఉద్యోగుల సమస్యలను నిరంతరం ముఖ్యులతో సమావేశం నిర్వహించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

27న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం : పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 27న ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఎజెండాలోని 18 అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

డయల్ యువర్ ఇఒకు 11 వినతులు

అన్నవరం : అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో సోమవారం అసిస్టెంట్ కమిషనర్ రమేష్ బాబు నిర్వహించిన డయల్ ఇఒ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పలు సమస్యలపై 11 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు, ఎఇలు పాల్గొన్నారు.

ఆదిత్యలో ఘనంగా ఫార్మసిస్ట్ డే

గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ దినోత్సవం, ప్రపంచ ఫార్మసిస్ట్స్ దినోత్సవం సందర్భంగా మెరిట్ విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.శృతి ఆధ్వర్యంలో రంగంపేట మండలం సుభద్రంపేటలో ర్యాలీ నిర్వహించారు. సుభద్రంపేట సర్పంచ్ కె.సాయి తాతారావు, జెడ్‌పిటిసి పేపకాయల రాంబాబు, పి.దుర్గా ప్రసాద్, పి.సుబ్బరాజు, ప్రియ, శిరీష, చరణ్ పాల్గొన్నారు.

రూ.1.62 లక్షలకు లడ్డూ వేలం

పెద్దాపురం : స్థానిక మెయిన్ రోడ్డులోని వినాయకుడి గుడి వద్ద నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లడ్డూ వేలం పాటలో కృష్ణా జ్యూయలరీస్ అధినేత సందక శ్రీను రూ.1,62,900కు దక్కించుకున్నారు. ప్రతి ఏడాదీ స్థానిక మండపేట స్వీట్ మార్ట్ యజమాని కనకాల సుబ్రహ్మణ్యేశ్వర రావు ఈ ఆలయానికి లడ్డూను బహూకరిస్తుంటారు. ఈ ఏడాది 365 కిలోల లడ్డూను బహూకరించారు.

చంద్రబాబుకు మద్దతుగా కొనసాగిన దీక్షలు

టిడిపి అధినేత చంద్రబాబుకు మద్దతుగా సోమవారం జిల్లావ్యాప్తంగా దీక్షలు నిరసనలు కొనసాగాయి. జగ్గంపేటలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి దీక్షలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ కార్పొరేషన్ కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో బాలాజీ చెరువు సెంటర్‌లో చేపట్టిన దీక్షలు 12వ రోజుకు చేరాయి. మహిళలు నలుపు దుస్తులు ధరించి నలుపు బెలూన్లతో దీక్షలో పాల్గొన్నారు. మల్లిపూడి వీరు, పెంకే శ్రీదేవి, పి.కమల, అమృత నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. **కాకినాడ రూరల్** టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి వలసపాకలులో దీక్షలో పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** చంద్రంపాలెంలో తోటకూర శ్రీనివాస్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. పార్టీ నాయకులు డాక్టర్ వెంకట్, బుజ్జి, బాబులు, చల్లా బుజ్జి, అడబాల కుమారస్వామి, కాకినాడ రామారావు, కుర్ర నారాయణస్వామి, నిమ్మకాయల కిరణ్ పాల్గొన్నారు.

ప్రజా సేవ తప్ప సొమ్ములు మాకెందుకు

చంద్రబాబు సతీమణి భువనేశ్వరి

ప్రజాశక్తి-జగ్గంపేట, అన్నవరం

జగ్గంపేటలో మాట్లాడుతున్న భువనేశ్వరి

ప్రజాసేవే తమ కుటుంబానికి తెలిసిన విషయమని, ప్రజల సొమ్ము తమకెందుకని మాజీ సిఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి అన్నారు. చంద్రబాబుకు మద్దతుగా జగ్గంపేటలో మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో దీక్షాశిబిరాన్ని సోమవారం ఆమె సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ తన భర్త చంద్రబాబుకు ప్రపంచవ్యాప్తంగా మద్దతు తెలపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగులు, ప్రజలు ఆయన చేసిన అభివృద్ధి గమనించారు కాబట్టే తన భర్తకు మద్దతు తెలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హోమ్ మంత్రి చినరాజప్ప, వరుపుల సత్యప్రభ, కోర్పు లచ్చయ్యదొర, ఎస్‌విఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం, వేములకొండ జోగారావు, జ్యోతుల లక్ష్మీదేవి పాల్గొన్నారు.

కాకినాడలో..

సామర్లకోటలో..

నాలుగేళ్ల నుంచి నిద్రపోతున్న నాయకులను మేల్కొల్పడం మాత్రం చాలా కష్టం రా..!!

విద్యారంగం పరిరక్షణకు యుటిఎఫ్ కృషి

ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణలో యుటిఎఫ్ ప్రధాన పాత్ర పోషిస్తోందని పలువురు చెప్పారు. 50 ఏళ్ల స్వర్ణోత్సవాల సందర్భంగా ఇచ్చాపురంలో ప్రారంభమైన ప్రచార జాతా పలు నగరాల్లో సోమవారం సాగింది.

ప్రజాశక్తి - యంత్రాంగం

పెద్దాపురం మరిడమ్మ గుడి సెంటర్‌లో ఏర్పాటు చేసిన స్థూపం వద్ద యుటిఎఫ్ జెండాను పూర్వ కార్యదర్శి ప్రభాకర్ వర్మ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ కలిగిన సంఘంగా యుటిఎఫ్ హక్కులు, బాధ్యతలు రెండు కళ్లుగా రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా నిలిచిందన్నారు. స్వర్ణోత్సవాల ప్రారంభ సూచకంగా అక్టోబర్ 1న విజయవాడలో జరిగే ప్రారంభ సభలో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ జాతాలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నగేష్, చక్రవర్తి, రాష్ట్ర కౌన్సిలర్ ఎంఎస్‌సి.మూర్తి, సీతారామారావు, బి.అనంత రావు, శివశంకర్, సూర్యనారాయణ, రమణ పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** మెహర్ కాంప్లెక్స్‌లో నందు యుటిఎఫ్ జెండాను జిల్లా మాజీ గౌరవాధ్యక్షుడు జోగా అప్పారావు ఆవిష్కరించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి రాజా, కోశాధికారి శ్రీనివాస్, గిరిధర గోపాలరావు పాల్గొన్నారు. **పిఠాపురం** ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన స్థూపం వద్ద యుటిఎఫ్ జెండాను పూర్వ యుటిఎఫ్ నాయకులు కె.సత్తిరాజు ఆవిష్కరించారు. నాయకులు పప్పు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, పులపా ప్రసాద్, సరస్వతి రాజు, పాములయ్య, సత్యనారాయణ, సిఐటియు నాయకులు కుంచే చిన్న, విశ్వనాథం, జి.వీరబాబు, సూర్యనారాయణ, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పెద్దాపురంలో..

సామర్లకోటలో..

పనులు సత్వరమే పూర్తి చేయాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో పనులు సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. సామర్లకోట ఇటిసి జగనన్న కాలనీలో హౌసింగ్ నిర్మాణాలు, ఇతర పనులను సోమవారం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, హౌసింగ్, డ్వామా, మున్సిపాలిటీ, పబ్లిక్ హెల్త్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. గృహ నిర్మాణాలు, పైలాన్, పార్క్, అంతర్గత రహదారులకు సంబంధించిన పనుల పురోగతిని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో చివర దశకు చేరుకున్న పనులన్నిటినీ వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వివిధ వెంట హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, సామర్లకోట మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రణాళికంగా పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిల్లాలో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రణాళికాయుతంగా చేపడుతున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కోర్టు హాల్లో డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, ఇఆర్ఒలు, ఎఇఆర్ఒలతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024, పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 ప్రక్రియను అత్యంత జవాబుదారీతనంతో, పారదర్శకంగా చేపట్టే క్రమంలో ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న 9 మంది అరెస్ట్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని చివటం గ్రామంలోని పేకాట స్థావరంపై పోలీసులు సోమవారం దాడి చేసి 9 మందిని అరెస్టు చేసినట్లు ఉండ్రాజవరం ఎస్ఐ కె.రామారావు తెలిపారు. ఈ ఘటనలో రూ.65 వేల నగదు, 9 సెల్ ఫోన్లు, నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

కాకినాడ పట్టణం అశోక్ నగర్ చెందిన బండి రాజా (32) సామర్లకోటలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం మృతుడు రాజా భార్య ఆశ సామర్లకోట పట్టణంలోని సచివాలయంలో విఆర్ఎ పని చేస్తోంది. భార్య ఉద్యోగ రీత్యా కొంతకాలంగా వారు సామర్లకోట పట్టణంలో నివాసం ఉంటున్నారు. సోమవారం రాజా అతని భార్య ఆశ డబ్బుల విషయమై గొడవ పడ్డారు. అనంతరం భార్య ఆశ విధులకు వెళ్లిపోగా రాజా తాను నివాసముంటున్న ఇంటిలోని తలుపులు గడియ పెట్టుకొని సీలింగ్ ఫ్యాన్ ఉరివేసుకున్నాడు. గమనించిన బంధువులు వెంటనే ఆతనిని క్రిందకు దించి సామర్లకోట గవర్నమెంట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే రాజా చనిపోయినట్లు ధ్రువీకరించారు.

పరారీలో బాలిక హత్య కేసు నిందితుడు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన పదేళ్ల బాలిక ప్రవీణ్ కుమారి హత్య కేసులో నిందితుడు బత్తిన నాని పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. బాలిక తల్లి జ్యోతికి బంధువైన నిందితుడు నాని తరచుగా వారి ఇంటికి వెళ్తూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో బాలికను కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడ్డాడని తెలిపారు. బాలిక ప్రవీణ కుమారి తల్లి జ్యోతి కొండయ్యపేటకు చెందిన భర్త ద్రోణ వీర్రాజుతో మనస్పర్థల కారణంగా విడిపోయి ఆమె తల్లితో కలిసి ఎన్టీఆర్ కాలనీలోని అద్దె ఇంట్లో నివసిస్తోన్నారు. నిందితుడు నాని తరచుగా ఆమె ఇంటికి వచ్చేవాడన్నారు. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తూ నిందితుని కోసం విస్తృతంగా గాలిస్తున్నామన్నారు.

ఆచూకీ తెలిపితే రూ.10 వేల బహుమతి

పరారీలో ఉన్న నిందితుడు బత్తిన నాని ఆచూకీ తెలిపిన వారికి రూ.10 వేలు బహుమతి ప్రకటించినట్లు సిఐ షేక్ అబ్దుల్ నబీ తెలిపారు. అతని కోసం పోలీసు బందాలు గాలిస్తున్నట్లు చెప్పారు. డిఎస్‌పి లతా కుమారి పర్యవేక్షణలో సిఐ అబ్దుల్ నబీ, ఎస్ఐ వి.సురేష్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు నిందితుడి కోసం గాలిస్తున్నాయన్నారు.

ఆందోళనకు మద్దతు తెలుపుతున్న జనసేన, సిపిఎం నాయకులు

నిందితుని వెంటనే అరెస్టు చేయాలని ధర్నా

బాలికను కిరాతకంగా హత్య చేసిన నిందితుని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎన్టీఆర్ కాలనీవాసులు, మహిళలు స్థానిక పెట్రోల్ బంక్ గుర్రాల సెంటర్లో ధర్నా నిర్వహించారు. కాలనీవాసులు చేపట్టిన ఆందోళనకు సిపిఎం, జనసేన పార్టీలు మద్దతు ప్రకటించాయి. జనసేన నాయకులు టి.బాబు, ఒ.గణేష్, సిపిఎం మండల కార్యదర్శి ఎస్.సూరిబాబు, డి.క్రాంతికుమార్ పాల్గొన్నారు. సిఐ షేక్ అబ్దుల్ నబీ, ఎస్ఐ సురేష్ అక్కడికి చేరుకుని నిందితుని కోసం విస్తృతంగా గాలిస్తున్నామని అతి త్వరలోనే పట్టుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

ప్రజాశక్తి - కరప

అరట్లకట్ట పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై మండల పంచాయతీ విస్తరణాధికారి ఎస్.శ్రీనివాసరావు సోమవారం విచారణ జరిపారు. రూ.2.20 లక్షల దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారించారు. అదే గ్రామానికి చెందిన చోడగం సూరిబాబు కలెక్టర్కు ఫిర్యాదు చేయగా, దీనిపై పూర్తి విచారణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. విచారణ నివేదికను జిల్లా పంచాయతీ విస్తరణ అధికారికి పంపించామని శ్రీనివాసరావు తెలిపారు. గ్రామ సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేసినట్లు చెప్పారు.

స్వచ్ఛతాహి సేవ ర్యాలీ

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

విద్యార్థుల ద్వారా పరిశుభ్రతపై ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. గార్బేజ్ ఫ్రీ ఇండియా థీమ్‌తో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు పాఠశాలలో వివిధ అవగాహనా కార్యక్రమాలు ప్లాన్ చేసినట్లు ఆయన తెలిపారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం ఆధ్వర్యంలో పరిశుభ్రత పై నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో టీచర్లు కె.అరుణ, ఎ.ఎల్.కుమారి, వి.హెచ్.భద్ర, బాల శైలజ, లక్ష్మీదుర్గ, శంకర్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశం

వేణుగోపాలరావు నాయుడుకి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

ఫ్రెంచ్ కాలంలో యానాం పట్టణ మేయర్‌గా వ్యవహరించిన కామిశెట్టి వేణుగోపాలరావు నాయుడు వర్ధంతిని సోమవారం సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక రాజీవ్ బీచ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశం, ఎస్ఐలు నూకరాజు, పువ్వుల వీరభద్ర స్వామి, కొల్లు ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలరావు నాయుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా దీన్ దయాళ్ జయంతి

ప్రజాశక్తి - యానాం

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ యానాం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని స్థానిక సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిఐ కళాశాల హెచ్ఎం చింతపల్లి కృష్ణ సుధాకర్, జిల్లా యువజన అధికారి తిర్రి గోపి మాట్లాడారు. ముందుగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

పెద్దాపురం : తూర్పుపాకలులో రూ.7 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణాలకు సోమవారం గ్రామ సర్పంచ్ పడాల అన్నపూర్ణ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పడాల వీర్రాఘవులు, కాంట్రాక్టర్ సర్పంచ్ మారిరెడ్డి శ్రీనివాస్, వైసిపి ప్రెసిడెంట్ పత్ర గంగారావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెరిగిన ఏలేరు నీటిమట్టం

ఏలేశ్వరం : ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఏలేరు నీటిమట్టం స్వల్పంగా పెరుగుతున్నట్లు రిజర్వాయర్ అధికారులు తెలిపారు. రిజర్వాయర్ సామర్థ్యం 86.56 మీటర్లకు గాను 77.15 మీటర్ల నీటి నిలువలు ఉన్నాయి. దీంతో అధికారులు డిశార్జ్ ద్వారా 800 క్యూసెక్కులు, వైఎల్ఎంసి ద్వారా 100 క్యూసెక్కులు, నీటిని విడుదల చేస్తున్నారు.

ముగిసిన కోడింగ్ కార్నివాల్

గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో దిశ, వృత్తిపరమైన కార్యకలాపాల్లో భాగంగా కోడింగ్ కార్నివాల్ కాంపిటీషన్ నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. విద్యార్థుల్లో కోడింగ్ స్కిల్స్‌ను పెంచే ఇటువంటి కార్యక్రమంలో ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్‌లో వివిధ బ్రాంచ్‌లకు సంబంధించి సుమారు 135 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 3 దశల్లో ఈ కాంపిటీషన్ నిర్వహించారు.

'ఆదిత్య'కు ఉత్తమ స్థానం

పెద్దాపురం : ఆదిత్య స్కూల్ చరిత్రలో రాష్ట్ర స్థాయిలో 595 మార్కులు సాధించి మూడో స్థానం సాధించడం చాలా అభినందనీయమని ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి తెలిపారు. పదో తరగతి ఫలిత్ ఫలితాల్లో స్థానిక పాఠశాల విద్యార్థి కె.తరుణ్ ప్రసన్న కార్తీక్ 595 మార్కులతో రాష్ట్రంలో మూడో స్థానం సాధించిందన్నారు. ఆదివారం గుంటూరు జిల్లాలో రాష్ట్ర పాఠశాలల కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ విద్యార్థి తార్తిక్‌ను ప్రశంసాపత్రం అందించి సత్కరించారన్నారు. తనను సత్కరించిని బహుమతి అందజేశారన్నారు.

గ్రామకంఠం భూమి ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు పంచాయతీ జల్లవారిపేటలోని సర్వే నెంబర్ 403, 404/1 ఎ. గ్రామ కంఠం భూమిని ఆక్రమణదారుల నుండి కాపాడి గ్రామానికి అప్పగించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. సుమారు 50 సెంట్లు గ్రామకంఠం భూమి ఆక్రమణకు గురికాకుండా సర్వే చేయించి తమ గ్రామానికి ఇవ్వాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్, కెవిపిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దారు పోతురాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు, టేకుమూడి ఈశ్వరరావు, పి.రమేష్, వడ్డి ఏడుకొండలు, పులపకూర గోపాలకృష్ణ, నేరేడుమిల్లి త్రిమూర్తులు, మందనక్క తనుకు రాజు, నేరేడుమిల్లి స్వామి, కాశి సతీష్, దాసరి నూకరాజు, కొప్పల భైరవ స్వామి, నేరేడుమిల్లి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు మాట్లాడుతూ అనేక సంవత్సరాల క్రితం గ్రామకంఠం భూమి పెద్ద గొయ్యి ఉండేదని దాన్ని గ్రామస్తులు పూడ్చుకుని గ్రామ అవసరాలకు శుభకార్యాలకు, ఆటపాటలకు ఉపయోగించుకుంటున్నారన్నారు. గతంలో ఉపాధి హామీ పథకంలో కొబ్బరి మొక్కలు వేశారన్నారు. గ్రామస్తులే సొంతంగా డబ్బులు ఖర్చు పెట్టి మట్టితో ఫిల్లింగ్ చేయించారని, అటువంటి భూమిని కాకినాడకు చెందిన ఒక ప్రైవేటు వ్యక్తి భూమి తనదని ప్రైవేట్ సర్వే చేయించి ఉండగా గ్రామస్తులు అడ్డుకున్నట్లు చెప్పారు. ఏళ్ల తరబడి గ్రామస్తుల ఆధీనంలో ఉన్న ఆ భూమిని సర్వే చేయించి అధికారికంగా ఆ గ్రామానికి ఇవ్వాలని ఈశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆక్రమణను అడ్డుకోవాలని కోరారు.

కల్వర్టులు నిర్మించాలని రైతుల విజ్ఞప్తి

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పంచాయతీలో బొడ్డువారిలంక పాత కోరంగి వరకు నిర్మిస్తున్న రహదారిలో సాగునీరు కోసం రైతాంగం ఏర్పాటు చేసుకున్న తూరల స్థానంలో శాశ్వతంగా కల్వర్టులు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా రైతులు వేగిరాజు రామరాజు, మేడిశెట్టి కృష్ణ, చంద్రాల బుజ్జి సోమవారం విలేకరులతో మాట్లాడారు. గొల్లలరేవు వంతెన నుంచి పాత కోరంగి వరకు సుమారు రూ.కోటి 80 లక్షలతో రెండు కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న బిటి రోడ్డుకు అయిదు చోట్ల రోడ్డు క్రాసింగ్‌లో పొలాలకు సాగునీరు వెళ్లడానికి రైతులు రైతులు తూరలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన రోడ్డు నిర్మిస్తున్నందున తూరల స్థానంలో కల్వర్టులు ఏర్పాటు చేయాలని వీరు కోరుతున్నారు. వర్షాకాల సమయంలో రహదారిపై వెళుతున్న ట్రాఫిక్ వల్ల బలహీనంగా ఉన్న ఈ తూరలు కదిలిపోయి సాగునీటికి ఆటంకం కలుగుతుందని, శాశ్వతంగా కల్వర్టులు ఏర్పాటు చేస్తే రైతాంగానికి మేలు జరుగుతుందని చెప్పారు.

విప్రో ఇంటర్న్‌షిప్‌తో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం సెనేట్ హాల్లో ఇంక్యుబేషన్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విప్రో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌కు సెలక్షన్స్ నిర్వహించారు. ఇంక్యుబేషన్ సెంటర్ అకడమిక్ అడ్వయిజర్ ప్రొఫెసర్ జెవిఆర్.మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విసి జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలు, పాఠిఅ అవకాశాలు మరింత మెరుగుపడతాయన్నారు. విప్రో వంటి మల్టీనేషనల్ కంపెనీ ఇచ్చిన ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. పరిశ్రమలకు చెందిన ఉద్యోగులకు ఎగ్జిక్యూటివ్ పిహెచ్‌డి అవకాశం కల్పిస్తున్నామని, తద్వారా మంచి పేటెంట్లు, పబ్లికేషన్లు వచ్చి యూనివర్సిటీ స్థాయి పెరుగుతుందన్నారు. ఇన్చార్జి డైరెక్టర్ కె.వెంకటరెడ్డి, యుసిఇకె ప్రిన్సిపల్ ఎంహెచ్.ఎం.కృష్ణప్రసాద్, సిఎస్ఇ విభాగాధిపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

కిడ్నీ వ్యాధిగ్రస్తునికి నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని కాకినాడ 3వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వడ్డి మణికుమార్ పేర్కొన్నారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తికి సహాయం అందించేందుకు హోప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సంస్థ అధినేత లక్ష్మీ నాగేంద్ర బాధితునికి సోమవారం ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో చైతన్య, భువనేశ్వరి, ఆదారి వసంత, సూర్యావతి, శాంతి, వెంకటలక్ష్మి దుర్గ పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య అవసరం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సత్య సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు 'మానవత్వాన్ని పెంపొందించు విద్యావశ్యకత' అనే అంశంపై సెమినార్ నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. మానవతా, నైతిక విలువల ఆవశ్యకత గుర్తుచేస్తున్న నేపథ్యంలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సెమినార్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ సెమినార్‌కు అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ నాయుడు మాట్లాడుతూ మానవత్వం, నైతిక విలువలు లేని సమాజాన్ని ఊహించడం చాలా కష్టం అని అన్నారు. మానవతా విలువలు నశించిపోతే క్రైమ్ రేట్ పెరుగుతుందని తెలిపారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే పుస్తకాలను చదవాలని తెలిపారు. సత్య సాయి బాబా సేవా సంస్థల స్టేట్ ప్రొక్యూర్ డాక్టర్ డిఎస్‌డి.శ్యామల, ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తేజేశ్వరరావు, దివాకర రావు పాల్గొన్నారు.

సర్టిఫికెట్స్ పోయినవి

[illegible]

కొవ్వూరి నాగ వెంకట సత్య సాయి కృష్ణ సాగర్,
తండ్రి : కొవ్వూరి నాగ వెంకట శ్రీనివాసు
సెల్ : 99661 90838

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC, ST కోర్టు, రాజమహేంద్రవరం

I.A. No. 113/2021 in O.S. No. 56/2018

Between:
Nekkanti Veerraju ...Petitioner/Plaintiff
AND
Katta Raghu Prasad and Others ...Respondents

12. Katta Anuradha, W/o. late Raghu Prasad, Hindu, aged 59 years, House wife, D.No. 75-7-7, Round Park, Prakash Nagar, Rajamahendravaram. ...12th Respondent/ Defendant

పై నంబరు పిటీషన్‌లో 12వ ప్రతివాదిగా డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున దీ. 06-10-2023 సంవత్సరం తేదీ ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ అభ్యంతరాలు తెలుపుకోవలెను. లేనియెడల సదరు పిటీషను మీరు లేకుండానే పరిష్కరింపబడును. ఇదియే మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 25-09-23
ఎం.నవీన్‌కుమార్ అడ్వకేట్, రాజమండ్రి సెల్: 9848413708

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A. No. 968/2022 in A.T.C. No. 2/2019

Between:
Katta Suryanarayana @ Simhabaludu ...Petitioner
AND
Kaki Jagadeka Sekhar and others ...Respondents

R-4: Muddana Chintamma @ Sridevi, W/o. Mangapati, Hindu, aged 55 years, House Wife, R/o. AP Housing Board Colony, Lalacheruvu, Rajamahendravaram. ...4th Respondent

పై నంబరు పిటీషన్‌లో 4వ ప్రతివాదిగా అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున దీ. 11-10-2023 సంవత్సరం తేదీ ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ అభ్యంతరాలు తెలుపుకోవలెను. లేనియెడల సదరు పిటీషను మీరు లేకుండానే పరిష్కరింపబడును. ఇదియే మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 25-09-23
కె.సురేష్‌కుమార్ ఆర్.డి.కృష్ణ అడ్వకేట్స్, రాజమండ్రి

పేదల సంక్షేమానికి కృషి : శ్రీకాంత్

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రాష్ట్రంలో పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. ఉప్పలగుప్తం పంచాయతీ చీకట్లపాలెంలో సోమవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి వైసిపి సర్కారు పథకాలను వివరించారు. వాటి అమలుపై ఆరా తీశారు. జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, సర్పంచ్ సమ్మా మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఉప సర్పంచ్ మోకా శ్రీను, ఎంపిటిసిలు సమ్మా మండల అధ్యక్షుడు పెన్మెత్స అప్పారావు, ఎంపిటిసి సభ్యులు కొంకి ఏడుకొండలు, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చీకట్ల కిషోర్, వైసిపి సేవాదళ్ జిల్లా వైస్ ఛైర్మన్ పెయ్యల రమణ, వైసిపి రైతు, ఎస్సీ, బిసి సెల్, యువజన విభాగాల మండల అధ్యక్షులు చిక్కం బాబ్జీ, చిట్టాల పవర్, పి.కొండబాబు, వై.పల్లంరాజు, ఒ.విజయకుమార్, ఎంఎస్ డైరెక్టర్ చిట్టిది దుర్గారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరేశ్వరస్వామి అన్నదాన ట్రస్టుకు విరాళం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మురమళ్లలోని వీరేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన ట్రస్టుకి సోమవారం అదే గ్రామానికి చెందిన జంపన సుబ్బరాజు దంపతులు రూ.లక్ష చెక్కును ఆలయ చైర్మన్ పెన్మెత్స వాసురాజు, కార్యనిర్వహణాధికారి మాధిరాజు లక్ష్మీనారాయణకు సోమవారం అందించారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో శేషవస్త్రం, స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాలే రాజబాబు, జంపన కృష్ణంరాజు, భూపతి రాజు సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

బాలికకు రూ.10 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మామిడికుదురు

గెద్దాడకు చెందిన రౌతులపూడి రమేష్ కుమార్తె గుండె సర్జరీ కారణంగా వైద్య పరీక్షల నిమిత్తం జై భీమ్ సేవ సమితి గ్రూప్ సభ్యులు సోమవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గుబ్బల నాగరాజు, తాడి సహదేవ్, ప్రసాద్, ఏలూరి గోపి, తోట సుభాష్, జవ్వాది సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.1.20 లక్షల సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం పశువైద్యశాలలో డైలీ కూలీగా పనిచేస్తున్న బూరయ్య అనే వ్యక్తి ఇటీవల గుండెపోటుతో మరణించాడు. అతని కుటుంబ సభ్యులకు కె.గంగవరం, రామచంద్రపురం పశు వైద్య సిబ్బంది రూ.1.20 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని జిల్లా పశు వైద్యాధికారి ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రామచంద్రపురం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకు ఒ.రామకృష్ణ చేతుల మీదుగా మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ పశువైద్యాధికారి వి.కృష్ణార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

ప్రజాశక్తి - మండపేట

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉపాధ్యాయులపై ఉందని డిఇఒ ఎం.కమలకుమారి పిలుపునిచ్చారు. సోమవారం మండల విద్యాశాఖ అధికారి సమావేశపు హాలులో అరబిందో సొసైటీ ఆధ్వర్యంలో రూపాంతర శిక్షణ, నూతన ఆవిష్కరణలపై ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తొలగించేందుకు రూపాంతర శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. అరబిందో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే రూపాంతర శిక్షణ విద్యార్థులకు సద్వినియోగం అయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఉపాధ్యాయులు కూడా నిరంతర విద్యార్థిగా ఉన్నప్పుడే విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగలరన్నారు. మంగళ, బుధవారాల్లో జరిగే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నూతన ఆవిష్కరణలకు,

మాట్లాడుతున్న అరబిందో సొసైటీ ప్రతినిధి

బోధనాభ్యసన పద్ధతుల మార్పిడికి జ్ఞాన కేంద్రాలుగా ఉండాలన్నారు. మేరా మిట్టీ మేరా దేశ్ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాల ఉపాధ్యాయులు విజయవంతం చేయాలన్నారు. అలాగే వీరాభ 3.0 కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహించాలన్నారు. ఫోటోలు, వీడియోలు, వెబ్ లింకులను అప్‌లోడ్ చేయాలని సూచించారు. త్వరలో జరిగే నాస్ కార్యక్రమానికి ఇప్పటి నుండే విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ఎంఇఒ పి.రాంబాబు, అరబిందో సొసైటీ స్టేట్ కో-ఆర్డినేటర్ వెంకట్, జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటేష్, సమగ్ర శిక్ష ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కో-ఆర్డినేటర్ ఎంవివి.సత్యనారాయణ, ఎంఇఒలు ఎన్.రామచంద్రరావు, సిహెచ్.వి.సోమిరెడ్డి, పి.లక్ష్మణమూర్తి, కె.తాతారావు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

విజేస్‌లో ఘనంగా ప్రపంచ ఫార్మసీ దినోత్సవం

ప్రజాశక్తి - రాజానగరం

విజేస్ ఫార్మసీ కళాశాలలో సోమవారం ప్రపంచ ఫార్మసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఫార్మాసిస్టులు ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం అనే థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోవిడ్-19 సంక్షోభం తర్వాత ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆరోగ్య వ్యవస్థల భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి ఫార్మసిస్టులపై అవగాహన పెంచడానికి ఈ థీమ్ దోహదం చేస్తుందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర మాట్లాడుతూ ఫార్మసీ అనేది ఔషధ శాస్త్రాన్ని రసాయన శాస్త్రంతో అనుసంధానించే ఒక అభ్యాసం అన్నారు. ఆధునిక

ప్రతిజ్ఞ చేస్తున్న యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు

సమాజంలో, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంద న్నారు. ఎన్‌విఆర్.జగన్నాథరెడ్డి మాట్లాడుతూ కొత్త వ్యాధులు, వైరస్‌ల దృష్ట్యా ఔషధ రంగంలో దానికి తగినట్టుగా కొత్త మందులను తయారు చేయడంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం అని అన్నారు. కళాశాల వైస్ పర్సన్ ఎం.శకుంతల మాట్లాడుతూ డాక్టర్ వ్యాధిని గుర్తిస్తే ఔషధ ఎంపిక మోతాదు వినియోగ విధానం సమస్తం అవగాహన కల్పించేది ఫార్మసిస్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రకళ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు మండలం, చాగల్లు గ్రామానికి చెందిన బొల్లం ప్రసాద్, S/o. శ్రీరాములు అను నాకు పాస్‌పోర్టు నెంబరు M177793 కలదు. మా ఇంటి దగ్గర నుండి దీ. 03-09-2023వ తేదీన జిరాక్స్ నిమిత్తం చాగల్లు సెంటర్‌కు వెళ్లుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈ అడ్రసు, ఫోను నెంబరుకు తెలియచేయవలెను.

అడ్రస్: బొల్లం ప్రసాద్
S/o. శ్రీరాములు, డో.నెం. 7-55
చాగల్లు గ్రామం, చాగల్లు మండలం,
తూర్పుగోదావరి జిల్లా
సెల్: 9573688546, 9985940904

In the Court of the 5th Additional Junior Civil Judge, Kakinada

O.S. No. 666/2020

Between:
Canara Bank (Erstwhile Syndicate Bank) Madhura Nagar Branch, Kakinada ...Plaintiff
AND
Malireddy Lakshmi ...Defendant

To:
Malireddy Lakshmi, W/o. Satyam, aged 57 years, Business, D.No. 16-23-43/2, Dairy Farm Centre, Kakinada.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు తీసుకోకుండా తప్పించుకు తిరుగుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం దీ. 29-9-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 నిలకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గాని ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరాలు తెలుపుకోవలెను. లేనియెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

P.RAMAKANTH
Advocate, Kakinada
Cell: 9849215992

THE BAR ASSOCIATION, RAJAHMUNDRY

TENDER NOTICE

One Tree is going to be placed in Public auction in the premises District Court Complex, behind Bar Association, Building, Rajamahendravaram on 29-09-2023 at 10 AM mentioned below.

S.NO.	DESCRIPTION OF ITEM	QUANTITY
1	Live tree (Nidra ganneru)	1

Note:
1) Auction procedure will be commenced at sharp 10 AM on 29-09-2023. The intended participants can verify the tress from 9.30 AM on the same day before conducting auction.
2) The auction purchaser has to cut the trees at his own expenses including transport charges and submit PAN number and Aadhar number at the premises of the auction.
3) The auction purchaser has to pay the amount in time to enable this association to remit the same to the Government account.
4) All the rights are reserved with the association regarding auction procedure in all aspects.

Rajahmundry
Dt. 26-09-2023
Sd/- PRESIDENT
BAR ASSOCIATION

అబ్బుర పరిచిన మాదిగమాస్టీల విన్యాసాలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం గ్రామంలోని అరుంధతి పేట బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద మాదిగమాస్టీలు చేసిన పలు సాహస విన్యాసాలు అబ్బుర పరిచాయి. ఈ సందర్భంగా ఇనుప కడ్డీలను కొట్టించుకోవడం, ఐదు క్వింటాళ్ల రాతి రోళ్లు గుండెపై పెట్టుకొని వాటిలో పోసిన ధాన్యం దంచడం, రాతి గాళ్ల పైకి విసిరి ఛాతీ కాయడం, కొబ్బరి కాయ పైకి విసిరి తలపై పగలు కొట్టడం, నాలుగు ట్రాక్టర్లను ఒకే సారి తాడు కట్టి లాగడం వంటి సాహస విన్యాసాలు ప్రదర్శించారు. అరుంధతి కాలనీలో ఈ సాహస విన్యాసాలు ప్రదర్శిస్తామని మాదిగ మాస్టీలు తెలిపారు. తరతరాలుగా ఇదే వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నామన్నారు. అరుంధతి కాలనీలో ప్రదర్శనలిస్తూ వారు పెట్టిన ఆహారం తీసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ధి చేకూరడం లేదన్నారు. అసలు తమకు గుర్తింపు కూడా ఉండట్లేదని వాపోయారు. ప్రభుత్వం తమ వృత్తిని గుర్తించి సహకారం చేసిన దాఖలాలు ఇంతవరకు లేవన్నారు. ఈ విన్యాసాల్లో అన్నం రాంబాబు, అన్నం యేసు, చిలకా సుబ్బారావు,బుద్దుల భీమ రాజు, చిలకా అబ్బులు, మన్యం ఆంజనేయులు, మన్యం జగపతి, ఎం.వెంకన్న, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజా పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి జిల్లా, కోనసీమ జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189